శ్రీరామచంద్రశతకము

Sl no. 667

13628

శ్రీ రామచంద్రశతకము.

రామ శ్రీరామ జానకీ ♦ రామచంద్ర
రామ రఘురామ దశరథ ♦ రామచంద్ర
రామ జయరామ పట్టాభి ♦ రామచంద్ర
రామ పాహిమాం కోదండ ♦ రామచంద్ర.

10 OCT 1924

గ్రంధకర్త

వల్లూరి సత్యనారాయణ చౌదరి.

తాపేశ్వరం, గోదావరిజిల్లా.

1924

దేశీయవిద్యాలయముద్రాలయము:—రాజమహేంద్రవరము.

కృతజ్ఞత.

—:◆:—

అజ్ఞాని విరచితమగు నీశతకమును సవరించిన రామచంద్రపురంబోర్డు నేషనల్ హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు చిరస్మరణీయులు బ్రహ్మశ్రీ భాగవతి లక్ష్మీనరశింహసోమయాజులుగారికిని, ముద్రణ విషయిక ప్రోత్సాహకులయిన రాజమండ్రి నివాసులు, వైశ్యోత్తములు శ్రీయుత నడిపల్లి అమ్మిరాజుగారికిని కృతజ్ఞతానేక వందనములు.

గ్రంథకర్త.

ఆర్తజనచకోరకచంద్ర ♦ హాతకపంద్ర
పవిత్రగుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర॥

గీ॥ తామరసనేత్రి జనకసు ♦ తాకళత్రి
మేఘవర్ణ సుగాత్రి స ♦ మీరపుత్రి
కీర్తితచరిత్రి వినుత సు ♦ మిత్రిమిత్రి
పవిత్రగుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర॥

గీ॥ శ్రీగణేశుని స్మరియించి ♦ చిత్తమందు
వ్రాయఁబూనితి నేనొక్క ♦ పద్యశతము
అర్పణము సేతు నీకది ♦ నమలభక్తిఁ
బవిత్రగుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర॥

గీ॥ నలువరాణిని సుకవులఁ ♦ దలఁచి మదినిఁ
బఠనఁజేసెడువారికి ♦ భావియుంచుఁ

గలుగు మేలని యిది వ్రాయఁ ♦ గడఁగినాఁడ
ప్రథితగుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర॥

గీ॥ తెలుఁగుబాలురలోన సత్ప్రవృత్తి ♦ పైనతిముల
జనకు జననిని మత్ప్రియు ♦ జనములయిన
మామిళాస్యనిమూలశక్త ♦ నామసతిని
ప్రథితగుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర॥

గీ॥ శబ్దజాలము దెలిసిన ♦ జనుఁడఁ గాను
కవితయందారి తేరిన ♦ ఘనుఁడుఁ గాను
పంచకావ్యముల్ చదివిన ♦ వాఁడఁ గాను॥ ప్రథిత 6

గీ॥ తెప్పనొప్పగ సవరించు ♦ దాతవనుచు
మంచిచెడ్డలకును నీవె ♦ భారమనుచుఁ
వ్రాయుదాఁడఁగతి నిష్ఠాధిఁ ♦ బద్ధసమితి॥ ప్రథిత 7

గీ॥ మంచిచెడుగులఁ జూపక ♦ ప్రాలుమాలి
క్షైత్రమస్త్రబుద్ధిని ♦ జెఱచువాఁడు
జగతినేమిఫలము నర ♦ జన్మమందఁ॥ ప్రథిత 8

గీ॥ కాలుసేతులుకురుచవై ♦ గ్రాలుచున్న
వికృతరూపుఁడై యొక్కండు ♦ వెలయుచున్న
విబుధనుతిపాత్రుఁడగు బుద్ధి ♦ విస్తరింప॥ ప్రథిత 9

గీ॥ పెత్తనం బబ్బినంతనె ♦ పెద్ద యగునె?
వెల్లగడ్డము వెలసిన ♦ పెద్దయగునె?
పెద్దయైనచోఁ గుణమునఁ ♦ బెద్దయందు॥ ప్రథిత 10

శ్రీరామచంద్ర శతకము.

గీ॥ నమసుగనముసభాగ్యంబు ♦ గల్గుగాక
గోము జొపెడు వినయంబు ♦ బిడువడిన
మంచిదగు నూరు తననోరు ♦ మంచిదైనc॥ బ్రిధితి 11

గీ॥ ధనము యౌవనముషకారి ♦ ముంచు గొలుగగ
మదముచే నిక్కి శ్రీహరి ♦ భజన ముడిగి
నన్నుగానక మర్త్యముల్ ♦ గ్రొలుచుంగ్రు॥ప్రిధితి 12

గీ॥ ధనము యౌవనోద్యోగముల్ ♦ దలంచి చూడc
మోక్షమిప్పింపcజాలునే ♦ పుడమిలోనc
బరమపూరుషు నరహరి ♦ భక్తిలేక॥ప్రిధితి 13

గీ॥ తనువు లస్థిరము లనుమc ♦ దలcపలేక
కానితనమున ద్రవ్యంబు ♦ గడనచేయు
ప్రిముఖులిలలోన మెండుగc ♦ బ్రిబలిరయ్య॥ప్రిధితి 14

గీ॥ త్రాగుబోతైన నయగుణి ♦ ధనికుcడైన
చెనటిరైనసుజనుడా ♦ శ్రీలుగలుగc
బాపిష్టునైనపుణ్యాత్ముడై ♦ భాగ్యమున్నc॥బ్రిధితి 15

గీ॥ కలిమిగలుగుc దాటెంకాయ ♦ సలిలమట్లు
వెడలు నయ్యది కరి మ్రింగు ♦ వెలగభంగి
కలిమి లేములు ప్రాప్తానc ♦ గలుగుచుండు॥ప్రిధిత 16

గీ॥ పెట్టుకున్న గతులులేవు ♦ పెట్టుకున్న
వాదువచ్చు వాడు సహించు ♦ వానిబ్రితుకు
నవనిబెట్టని భాగ్యంబు ♦ వ్యర్థముగదె॥ ప్రిధితి 17

శ్రీరామచంద్ర శతకము.

గీ॥ మాన మభిమానము న్విడి ♦ మనుజు లుర్వి
దాసులగుచుందు రెప్పుడు ♦ ద్రవ్యమునకుఁ
ధరణిఁ దాసిగా దెన్నఁడు ♦ సిరి యొకనికి॥ ప్రథిత 18

గీ॥ ధైర్యసాహసోత్సాహముల్ ♦ తాండవింపఁ
బుద్ధియుఁ బరాక్రమము శక్తి ♦ పొసఁగుచుండు
నట్టిచోటనె నిశ్శంక ♦ నలరు లక్ష్మి॥ ప్రథిత 19

గీ॥ చెట్టునీడ నుండుటమేలు ♦ క్షితిని భిక్ష
మేలు పస్తుండు టది మేలు ♦ పేదవడియు
శ్రీలుగల్గిన చుట్టంబుఁ ♦ జేరరాదు॥ ప్రథిత 20

గీ॥ వరలుచుండును లక్ష్మి జి ♦ హ్వాగ్రమందు
వరలు బంధుమిత్రములును జి ♦ హ్వాగ్రమందు
వరలు సకల శుభములు జి ♦ హ్వాగ్రమందు॥ ప్రథిత 21

గీ॥ బంధనంబును నిల జి ♦ హ్వాగ్రమందు
మసలుచుండు మృత్యువును జి ♦ హ్వాగ్రమందు
వరలు సర్వనాశములు జి ♦ హ్వాగ్రమందు॥ ప్రథిత 22

గీ॥ నవ్వుచును జూడ బింబంబు ♦ నవ్వుపగిదిఁ
దర్పణంబున గన్పట్టు ♦ తథ్య మిదియు
నమ్ము జగమెల్ల నెల్లరు ♦ నమ్ముచుందురు॥ ప్రథిత 23

గీ॥ అహిని జేఁబట్టి పసిపిల్ల ♦ లాడుటకును
బులులు సాధులఁ దరిఁజేరి ♦ మెలఁగుటకును
కరము నన్యోన్యప్రేమయే ♦ కారణంబు॥ ప్రథిత 24

గీ॥ వృత్తులన్నిట నీచమౌ ♦ వృత్తి దాల్చి
భిక్షమాశింప గసుగుట ♦ వెకలితనము
శక్తి కొలందిగఁ నిచ్చుట ♦ సద్గుణంబు॥ ప్రథితి 25

గీ॥ క్షితిని నన్నియుఁ గల్గు శ్రీ సేవకులకు
పంచభక్ష్యాన్నముల్ బెట్టు ♦ వారెగాని
బెట్ట దలపరు కబళంబు ♦ భిక్షుకునకు॥ ప్రథితి 26

గీ॥ పుండరీకాక్షుచే గల్గు ♦ భూతి సమితి
యెడ సమాదరణము లేక ♦ వడయు నగునె?
మోక్ష మిలలోన దా నెంత ♦ బోధమైన॥ ప్రథితి 27

గీ॥ చెవుల విన్నది వినినట్లు ♦ చెప్పకున్న
నన్నృత దోష మని విబుధు ♦ లనుచునుండఁ
గలదె దోషములకు మితి ♦ కాని పనికిఁ॥ ప్రథితి 28

గీ॥ ఆడి తప్పరు బ్రతుకుపై ♦ నాసనైన
మాటపడ రెంను సిరికైన ♦ మానధనులు
మానహీనులు చిరజీవు ♦ లైననేమి?॥ ప్రథితి 29

గీ॥ సత్యవాక్యము మనుజుండు ♦ సల్పకొఱకు
లేవు దేశకాల నియతుల్ ♦ లేవు లేవు
క్షితిని "సత్యం వద" యటంచు ♦ జాటుచుండ॥ప్రథితి

గీ॥ సత్యమును మించు ధర్మము ♦ జగతిలేదు
దాని నాచరింపఁగ లేక ♦ తగవు లాడు
చుందు్రు పరమతద్వేషులై ♦ శుంఠలరయఁ॥ ప్రథితి 31

శ్రీరామచంద్ర శతకము.

గీ॥ అనృతమునకంటె బాపఁ బుఁ ♦ నరయ లేదు
సత్యవంతునకును సాటి ♦ జగతి లేదు
సత్యవంతుని దైవంబు ♦ సాకకున్నె? ॥ ప్రథితి ౯.

గీ॥ శరణమను విభీషణుఁ గాంచి ♦ శత్రుడనక
అభయహస్తము నిచ్చి నీ ♦ వాదరించి
సజ్జనావన బిరుదంబు ♦ జాటితౌర! ॥ ప్రథితి

గీ॥ చెవులు గండ్లు వడఁగ హరి ♦ శివయటంచుఁ
భజన జేసినమాత్రాన ♦ భక్తియగునె?
మఱియు సద్జ్ఞానిచే ముక్తి ♦ బడయ నగునె? ॥ ప్రథి

గీ॥ కామలోభాదులని యెడు ♦ కంటకములఁ
బ్రక్క కొదిగించి భక్తిమా ♦ ర్గంబు చక్క
పరుపక యె ముక్తి నిలలోన ♦ బడయ వశమె?॥ ప్రథి

గీ॥ ఉంటి వెల్లరి హృదయాన ♦ నుంటి వీవు
డెందమందున నమ్మక ♦ కొంద రిలను
భ్రష్టులగుచుండి రక్కటా! ♦ పరముగనక॥ ప్రథితి

గీ॥ గాఢమా దైవభక్తిచే ♦ గ్రాలువాడు
సలుపలేనట్టి కార్యంబు ♦ జగతిఁగలదె?
పరగలోకాళి కాతండె ♦ ప్రభుడు జుండు॥ ప్రథితి

గీ॥ తన సుభక్తియు నూహయు ♦ తన మతంబు
పరులకు దెలియనీగాదు ♦ పరు లెఱుంగ
నష్టమొదవును హృదయాన ♦ నమ్ము డెపుడు॥ ప్రి

గీ॥ గాలినైనను బంధింప ♦ గడగవచ్చుఁ
గాని యాయువు పట్టంగ ♦ గలడె నరుడు
గాన ధ్యానింప దేవుని ♦ గడగు డిపుడె॥ ప్రధితి 39

గీ॥ తర్కవాదికి జిక్క౦ది ♦ దైన మరయఁ
నిర్మలంబైన భక్తితో ♦ నెగడువాని
కట్టె జిక్కును సులువుగ ♦ నవనిఁయందుఁ॥ ప్రధితి 40

గీ॥ సంతతిని గోరి వ్రతములు ♦ సల్పువారె
భూము లార్జింప నోములు ♦ నోచువారె
గాని యరయుగా భక్తులు ♦ గానరారు॥ ప్రధితి 41

గీ॥ సకల భవబంధముల నెట్టి ♦ సాగద్రోలి
వివిధసంపదల్ నింగార ♦ వెలయఁజేతు
వౌర! నిను నమ్మి భజియించు ♦ వారలకును॥ ప్రధితి

గీ॥ తనదు కుడిచేతిదానంబు ♦ తనదు నెడమ
జేయి గానక గుట్టుగఁ ♦ జేయఁబడిన
దాని, దానములను మహా ♦ దాన మండ్రు॥ప్రధితి 43

గీ॥ స్నాన మొనరించి మడిగట్టి ♦ సంతసించి
దినదినంబును గీతను ♦ పనిగఁ జదువఁ
నబ్బునే మోక్షమంత దా ♦ త్యాగిగాక॥ ప్రధితి 44

గీ॥ అడుగనచ్చుఁ భువిని దాన ♦ మిడగవచ్చు
నిచ్చునది సార్థకంబయి ♦ హెచ్చవలెను
ఉడుగు చేలపై గురిసెడు ♦ జడియుఁబోలె॥ ప్రధితి 45

గీ॥ మేఘములు చేనిపంటను ♦ మేయనట్లు
వాహినుల్ తమ నీరు దా ♦ మానకట్లు
పరుల కయి యోగ్యుల సిరులు ♦ వరలు భువిని॥ ప్రశాంతి

గీ॥ చందనమ్మును విషము వై ♦ శ్వానరుఁడు
భేదమెన్నక భక్షించు ♦ విధము భువిఁ
ద్వంద్వభావముల్ జ్ఞానాగ్ని ♦ భస్మమగును॥ ప్రశాంతి 47

గీ॥ జ్ఞాని కెల్లను ముంజేతి ♦ కంకణంబు
జ్ఞానవంతుడె మోక్షంబు ♦ గాంచగల్గు
జ్ఞానహీనుండు పశువులో ♦ సముడుగాడె॥ ప్రశాంతి 48

గీ॥ గాఢనిద్రయందున్నను ♦ గనులు విచ్చి
యున్న దేహాయంత్రము నడ్పు ♦ చున్నయట్టి
శక్తిని గ్రహింపఁజాల ర ♦ జ్ఞానులకట॥ ప్రశాంతి 49

గీ॥ పుట్టబొడిచిన భూమితో ♦ మట్టమగను
పాము జావకయున్నట్లె ♦ భ్రమయెగాని
యుడుగ దవివేక మెన్నడు ♦ నుపవసింప॥ ప్రశాంతి 50

గీ॥ సూర్యకాంతిచే సర్వంబు ♦ జూడఁబడగ
కలను రవిమూర్తి జూపట్టు ♦ వెలుగదెద్ది ?
శంక యేలొకో యది యాత్మ ♦ శక్తిగాదె ?॥ప్రశాంతి 51

గీ॥ సర్వ సచరాచర ప్రపం ♦ చకమునందుఁ
నీదు కల్యాణరూపంబు ♦ నియతి గాంచు
సంయమీంద్రులెల్లరు ధన్య ♦ జన్ములుగద॥ ప్రశాంతి 52

గీ॥ మాయకును దప్పి తోవకు ♦ పాపమునకు
హింసకు నసూయకును ధర ♦ హేతువైన
నే ననియెడి నహంకృతి ♦ బూనఁదగునె?॥ ప్రథిత 53

గీ॥ గెలువఁ దమ ప్రజ్ఞయందుచు ♦ గెలువకున్న
దైవచిత్తమటందురు ♦ ధాత్రి జనులు
కపటబుద్ధియు నప్పతె ♦ గ్రాలు కతనఁ॥ ప్రథిత 54

గీ॥ ఎల్లజీవుల సమదృష్టి ♦ నెంచువాఁడు
కరము నర్చింపఁగాఁ దగు ♦ ఘనుఁడు సుండు
స్వర్గమరచేతిదై యుండు ♦ వాని కెపుడు॥ ప్రథిత 55

గీ॥ నీరజాక్షుని జేరఁగాఁ ♦ గోరువాఁడు
ప్రజల మెప్పున ముందుగ ♦ బడయకున్న
జేరజాలఁ డెన్నండును ♦ నీరజాక్షుఁ॥ ప్రథిత 57

గీ॥ "ఆత్మవత్సర్వభూతాని" ♦ యనెడు సూక్తి
భావమందుంచి జాత్యభి ♦ మాన ముడుగు
వాఁడె నిశ్చలసౌఖ్యంబు ♦ బడయు ధరను॥ ప్రథిత 57

గీ॥ కోటబట్టును శత్రులఁ ♦ గూలదన్ని
కాని తనయాత్మ శత్రుల ♦ గట్టలేక
పతితుఁడగుచుండు నజ్ఞాని ♦ సతము భువిని॥ ప్రథిత 58

గీ॥ క్షితిని సత్కార్య మొక్కండు ♦ చేయబూనఁ
గల్మషాత్ముఁడై చేయంగఁ ♦ గడఁగెనంచు
శంక సేతురు, కుమతులు ♦ సహజగుణము॥ ప్రథిత 59

గీ॥ చెవుల కింపగుమాటలఁ ♦ జెప్పువారి
చెంతఁజేరి యమాయకుల్ ♦ జెడుచునుంద్రు
దెలియమిన్ మేకవన్నియ ♦ పులులటంచుఁ॥ ప్రిథతి 60

గీ॥ తప్పు దొరకిన కొండంత ♦ దానిజేసి
తాబెదారు నడంపఁగఁ ♦ దలఁచుచుంద్రు
తమకు పైవారు గలరని ♦ దలఁపలేక॥ ప్రిథతి 61

గీ॥ కలతవచ్చిన గంపంత ♦ గాఁగఁజేసి
రచ్చకెక్కఁజేసెడు నాలి ♦ ముచ్చువాండ్ర
శిక్షఁజేయవదేలొకో ♦ క్షితితలమునఁ॥ ప్రిథతి 62

గీ॥ చదువు మీకచ్చిరాదంచు ♦ బెదరగొట్టి
సదయత జనులఁ గొందరి ♦ సాకునట్టి
తులువ లిప్పటి కందందు ♦ గలరు సుమ్ము॥ ప్రిథతి 63

గీ॥ నడకయందున సరిలేని ♦ బడుగులిలను
వేసములు పెక్కుదాల్తురు ♦ మోసపుచ్చఁ
జేరరాదట్టివారలఁ ♦ జెడుగుగల్గు। ప్రిథతి 64

గీ॥ తులువ చేరి తాఁ దీయని ♦ పలుకులాడ
వచ్చు నమ్మఁజో వానిని ♦ భంగమొదవు
కుంభినిని పయోముఖవిష ♦ కుంభమట్లు॥ ప్రిథతి 65

గీ॥ పవలు రాత్రియటంచును ♦ భారమనక
కంటి రెప్పట్లు జీవులఁ ♦ గాచు నిన్ను
భజనసేయకుంద్రు కుజనుల్ ♦ ప్రాలుమాలి॥ ప్రిథతి

కలహ మాశింప కొంటరి ♦ కరిముఁడగు మఁ
గలయికను గోరు సుజనుఁడు ♦ కరుణ నెఁగి
కలమువ్రాత సదాగోచు ♦ బలిమి వసుధ। ప్రిథితి 67
గుణముగలవాఁడె యెఱుఁగును ♦ గుణి యెవండో
కవుల మధురిమ గను నళి ♦ కానముండ
గాంచు నే కప్పదరినుండి ♦ కమల గుణము॥ ప్రిథితి 68
వాయుడే తేలుబాధయు ♦ పాము కాటు
విమల మంత్రౌషధంబుల ♦ విశ్వమందు
వెంవు గనమయ్యె దుర్జను ♦ విమలు జేయ ప్రిథితి 69
ముంమఁ గాళ్లను బిమ్మిట ♦ మోగము గడుగు
విధమున తొలుత దుర్జనుఁ ♦ బిదప సుజను
బూజ సేయుంగఁగడగు సు ♦ బుద్ధియెవ్వను॥ ప్రిథితి 70
పెద్ద లెదురైన మ్రొక్కుచు ♦ ముద్దులొలుక
భాషలాడుచు వారల ♦ ప్రాపు జేరి
దీవనలు పొందరె సుజనుల్ ♦ తేజమొసఁగ॥ ప్రిథితి 71
పత్రిఫలపుష్పధాములై ♦ వసుధయందు.
పాదపములెల్ల శిరముల ♦ వాల్చు పగిది
నడచుచుందురు సుగుణుల్ వి ♦ నమ్రులగుచు। ప్రిథితి
ఆపదల్ పెక్కువరుస త ♦ మ్మలముకొన్న
మగనితోపాటు సహించి ♦ మమతతోడ
తనువు వీడరె? సుగుణులౌ ♦ వనిత లెపుడు॥ ప్రిథితి

గీ॥ భాగ్యవంతుఁడు గాకున్న ♦ పతితుఁడైన
మగని సేవగింపఁగరాదు ♦ మగువ లెపుడు
స్థిరమొ కలిమిలేమియును న ♦ స్థిరముగాగ ప్రధితి

గీ. కరము ప్రియుఁడైన విముఖుఁడై ♦ గ్రాలుచున్న
ప్రియునిఁ బూజయె సేమంబు ♦ వెలఁదులకును
సర్వసుఖసంపదల్దానఁ ♦ జగతిఁ గలుగు ప్రధితి

గీ॥ భర్త గోల్పోయి పుట్టింట ♦ పనులుచేసి
తినవు చాలించు ననదల ♦ దయదలంచి
గానగా బూని వారలు ♦ గానరారు ప్రధితి

గీ॥ తప్పు చదువుట, పాడిన ♦ దప్పు, గవిత
వ్రాయుటయు దప్పు, చిత్తరుల్ ♦ వ్రాయ దప్పు.
చేతిపని నేర్వగా దప్పు ♦ చేడెబ్రతుకు ప్రధితి

గీ॥ గొడుగుబట్టిన వంగిని ♦ దొడుగఁ దప్పు,
పాదరక్ష కంటికి జోడు ♦ మఱియు దప్పు,
తప్పులకు నుప్పయయ్యెను ♦ తరుణి బ్రతుకు ప్రధితి

గీ। సుగుణవతి యటంచుఁ దలఁప ♦ నగునె యొకతె
కోడలిని గూడియున్నప్డు ♦ కువలయమునఁ
దెలియువలెఁ జాండ దెట్టిదో ♦ తెలవగుణము॥ ప్రధితి 7

గీ॥ మానసీయుండు కృష్ణుఁడు ♦ మేనమామ
శౌర్యవంతుఁడు కృష్ణుండు ♦ జనకుఁడయ్యె
గడఁగి విధిమించి యభిమన్యు ♦ గాచినారె? ప్రధితి

గీ॥ కోరుచుండి లాభంబు వ్యా ♦ పారమందు
ననుభవింతురు నష్టంబు ♦ లప్పుడపుడు
కారణం బేమి ప్రారబ్ధంబు ♦ గాకయున్న॥ ప్రథిత 81

గీ॥ బుద్ధిచేఁ గర్మబాధను ♦ బొంద రెపుడు
ఎంచ కర్మచే బుద్ధి బా ♦ ధింపబడును
పొందవే లేడికై బాధ ♦ బుద్ధి గలిగి॥ ప్రథిత 82

గీ॥ గడుసుదనమును భాగ్యంబు ♦ గలిగియున్న
నిఖిల ప్రజగష్టములఁదీర్చ ♦ నేర్పులున్న
పడఁతి విధి మించఁగను లేక ♦ బాసి తీవు॥ ప్రథిత 83

గీ॥ తగఁ "బరోప కారార్థ మి ♦ దం శరీరం"
మనెడు సూక్తి మరచి, హరి ♦ వినుతి సేయఁ
బడయఁగాలేరు జనులు ♦ పరమపదము॥ ప్రథిత 84

గీ॥ సతినిఁ బోషింపగా దాన ♦ శక్తుఁడైన
శివుని భజియింప దుర్బల ♦ చిత్తుఁడైన
సుఖము నిహపరంబుల రెంట ♦ సున్నగాదె॥ ప్రథిత 85

గీ॥ క్షేమమెగద యనుచు బృచ్ఛ ♦ సేతురిలను
స్నేహితులు బంధువుల్ సదా ♦ క్షేమమెట్లు
గలుగు నామాట నాయువు ♦ దొలఁగుచుండ॥ ప్రతిథి

గీ॥ తొలఁపనీకుండు గష్టముల్ ♦ దోపవంద్రు
జగతి సజ్జనసాంగత్య ♦ సరణిచేతఁ
గష్ట మెట్లబ్బు నిను నమ్మ ♦ గాలునెడల॥ ప్రథిత 87

గీ॥ వెలితి లేకను భాగ్యంబు ♦ వెలయుచున్న
సంతు లేకను గృహమున ♦ సంతుగలుగ
లేదు సౌఖ్యము శాంతంబు ♦ లేకయున్న॥ ప్రథితి 88

గీ॥ సంతసముకంటె లేదిల ♦ సద్గుణంబు
మోదమును బాయు జనులకు ♦ లేదు సుఖము
ధర సుఖములేక బ్రతుకుట ♦ భరము భరము॥ ప్రథితి

గీ॥ భూరి ధనికుని యిట్టె ఫ ♦ కీరు జేయుఁ
ధర ఫకీరును దా భూరి ♦ ధనికుఁజేయు
కాలమహిమంబు దెలియునే? ♦ ఘనులకైన ప్రథితి

గీ॥ పువ్వు లమ్మిన యూరనే ♦ పుడకలమ్మ
వలసివచ్చినందున వెత్తి ♦ వంత నొందు
కాల మెప్పుడు నొకరీతిఁ ♦ గడచునొక్కొ॥ ప్రథితి 91

గీ॥ కానికాలంబు వచ్చినఁ ♦ గష్టమనక
యోర్చియుండిన దైవమే ♦ తీర్చు చిక్కు
విజయుసేవల నెఱుఁగవే ♦ విరటునొద్దఁ॥ ప్రథితి 92

గీ॥ పవలు వికసించి నిశల దా ♦ వివశయగుచు
వరలు తామరపువుభాతి ♦ ధరణిలోనఁ
గలిమిలేములు కాలానఁ ♦ గల్గుచుండు॥ ప్రథితి 93

గీ॥ అవనిఁ బ్రజలంతరాయము ♦ లాచరింప
దిగులుజెందక మదిలోన ♦ దిటవు గలిగి
దాని సహియింప, శుభమిచ్చు ♦ దైవమెపుడు॥ ప్రథితి

ఆదిమాంధ్రహితుల మంచు ♦ నగ్రజాతి
శివునిగుడినైన జూడంగఁ ♦ జేరనీరు
క్రిష్టియనులైన చూచి మః ♦ ఖంచుచుంద్రు॥ ప్రకృతి
చెలిమి సేయుంగ నే రైన ♦ దలఁచునెడల
పృథివి నల్పుఁ డనల్పుఁడన్ ♦ భేదమేల ?
హరిని రక్షింపదే మున్ను ♦ చిఱుతయెలుక॥ ప్రదతి 96
గౌరవింపని బంధులఁ ♦ జేరుకంటె
గుణముగల్గిన నెయ్యుని ♦ గూడుటొప్పు
వారు వీరని చెలిమికిఁ ♦ బనియెలేదు॥ ప్రదతి 97
ధర నహింసయే యుత్తమ ♦ ధర్మమంచు
బోధసేయువె మును బుద్ధ ♦ మూర్తి వగుచు
హింస నిరశింపఁ బ్రోచెదు ♦ వ్యాప్తినొంది॥ ప్రధతి 98
ధర్మమున్నట్టి చోటనే ♦ దైవ ముండు
దైవబలమున్న బాధలు ♦ దప్పుచుండు
దప్పకుండిన ధర్మంబు ♦ మెప్పుగల్గు॥ ప్రధతి 99
ధర్మమును వీడి క్షీరవముల్ ♦ ద్రావుకంటె
త్రాగు టదిమేలు తరవాణి ♦ ధర్మపరుఁడు
ధర్మజుని గాచె నెయ్యుడై ♦ దలఁపుమయ్య॥ ప్రధతి 100
ధర్మమును బోధ సేయుంగ ♦ దలఁచితలఁచి
వెల్వడుచునుంద్రు పెక్కుఱు, ♦ వేయి కోఁకడు
ధర్మమాచరించెడువాడు ♦ ధాత్రినున్న॥ ప్రధతి॥ 101

గురుని యీషద్దశలనైన ♦ మఱువరాదు॥ ప్రీతి 105

క॥ అగ్నిఁ గాలదు చోరుల ♦ కలవి గాదు
అన్నదమ్ములపాళ్ళకు ♦ నరయరాదు
విద్యకును సాటి లేదయ్య ♦ విశ్వమందు॥ ప్రీతి 106

క॥ ధనము వెచ్చింపఁదరుగును ♦ దినదినంబు
విద్య యిచ్చుకొలఁదిని దా ♦ వృద్ధియగును
విమలతమమైన కీర్తియు ♦ విస్తరించు॥ ప్రీతి 107

క॥ విమలుఁడగు సంత్యజుండు దా ♦ విద్యవలన
వికృతరూపి సురూపియౌ ♦ విద్యవలన
శిక్షకసందయుఁ ధీరుఁడౌ ♦ విద్యవలన॥ ప్రీతి 108

గీ॥ ఆశయే దుఃఖకారణ • మవనియందు
మంచి చెడ్డఁ దెలియ దాశ • మించియున్న
పాపనిలయుండు పేరాస • ప్రబలువాఁడు। ప్రథితి 10

గీ॥ అప్పుఁ జేసి యొకదినంబు • పప్పుగూడు
తినుటకంటెను నధమంబుఁ • బనియుఁ గలదె?
అప్పు మెడగట్టు పెనుబండ • యనరె బుధులు॥ ప్రథి

గీ॥ గడచి దినము లొక్కొక్కటి • గడచుచున్న
జైవలింతమా నాయువు • దరుగుచున్నఁ
దలఁప నెన్నఁడు నాశలు • దరుగు విధము॥ ప్రథితి 11

గీ॥ తల్లిదండ్రులఁ బూజింప • దైవము నిలఁ
దెలిసికొనుటకుం దగియొషు • దెలివినిచ్చు

గీ॥ విద్య నేర్వఁగ సిగ్గును ♦ విడువవలెను
విద్య నేర్చుటకై సుఖంబు ♦ విడువవలెను
విద్యకై జాతి జూచుట ♦ వెఱ్ఱితనము॥ ప్రథితి॥ 109

గీ॥ ధనము సుఖమును కీర్తియు ♦ వినయము నొసఁగి
వెలయఁజేసెడు సద్విద్య ♦ విమలమతిని
బడయకున్నంత విబుధులు ♦ పశువటండ్రు॥ ప్రథితి॥ 110

గీ॥ సొంపుగాఁ గుండలములు ధ ♦ రింపవచ్చుఁ
గల్గునే కీర్తి యిలలోన ♦ నల్లనయ్య
కాకి పొందెనే? కోయిల ♦ గానరసము॥ ప్రథితి॥ 111

గీ॥ గరిమకై చింతనొందక ♦ గ్రోలువాఁడు
ధర్మమొనరించు సుస్మృతిఁ ♦ దలఁచువాఁడు
ఘనుఁడని బుధులు వల్కఁగ ♦ వినమె భువిని॥ ప్రథితి॥ 112

గీ॥ చిత్త యౌవన విత్తముల్ ♦ జీవనంబు
నరయ చలించి భువిలోనఁ ♦ దరఁగుచున్న
వెలయుదే కీర్తి స్థిరముగా ♦ విశ్వమందు॥ ప్రథితి॥ 113

గీ॥ హితవు చొప్పడ భోజనంబు ♦ మితము గాఁగ
గడుచు నెవ్వాఁడు వేళకు ♦ పుడమియందుఁ
ధన్యుఁడాతండె యారోగ్య ♦ ధనియుతండె॥ ప్రథితి॥ 114

గీ॥ పంట యిలు సేర, కులసతి ♦ వయసు గడువఁ
భూరి యుద్ధాంతమున శూరుఁ, ♦ బోనమరుగఁ
బొగడఁదగునండ్రు విబుధులు ♦ పుడమియందు॥ ప్రథితి॥ 115

గీ॥ అమలమౌ చూతఫలరస ♦ మాని భువిని
గర్వమొందునే కీరము ♦ గలను నైన
అడుసునీరాని బకబక ♦ లాడుఁ గప్ప॥ ప్రథితి॥ 116

గీ|| రూఢె బిడ్డలకు బలము ♦ రోదనంబు
బలవిహీనుల కెల్లను ♦ బలము రాజు
తల్లి స్తన్యమె పాపకు ♦ చెల్లు ధరను! ప్రిధితి|| 1

గీ తనువుఁ బుట్టు రోగమె యగు ♦ తనవిరోధి
వనమునం బుట్టు నౌషధి ♦ బంధు వగును
అన్యుఁడే యిష్టుఁ డగును ♦ దనదను కొలఁది ప్రిధితి|| 11

గీ|| చిత్తశుద్ధుఁడై నిజదేశ ♦ సేవ సలుప
వెఱికిపడువాని జన్మంబు ♦ పృథ్వియందు
వ్యర్థమగు, శూన్యగృహదీప ♦ మట్లు తలఁప|| ప్రిధితి|| 1

గీ|| దాన మెట్టిదో యెఱుఁగని ♦ ద్రవ్య మేల?
వినయశూన్యమై వెలసెడు ♦ విద్య యేల?
సత్యమును బల్కని నరుర ♦ సజ్జ యేల? ప్రిధితి 1.

గీ|| చారులేనట్టి భోనంబు ♦ శాంతిహీన
మైనతపమును, పతిఁ బాసి ♦ నట్టి పడఁతి
జవ్వనంబును వ్యర్థము ♦ జగతియందు|| ప్రిధితి|| 1

గీ|| శిశువునకుఁ దల్లిలేనట్టి ♦ జీవనంబు
పరు వెఱుఁగని మనుజుని ద్రి ♦ వ్యార్జనంబు
సిగ్గు లేని స్త్రీకై సేత ♦ చెనుగు గాదె?|| ప్రిధితి|| 1

గీ|| ఉత్తమంబైన నరజన్మ ♦ మెత్త నేల?
ధాత్రి నీసేవ సల్పని ♦ తను వదేల?
నికరం బెఱుఁగని యట్టి ♦ కాయ మేల? ||ప్రిధితి|| 1

గీ. ప్రియుఁడవు కరుణామయుఁడవు ♦ వేల్ప వీవు
దయను బ్రోవఁగఁ దల్లియు ♦ దండ్రి వీవు
బాపురే! ముజ్జగములకు ♦ ప్రాపు వీవు! ప్రిధితి|| 1

గీ॥ కష్టముల్ దీర్చ సంపద ♦ గలుగఁ జేయ
క్రూరుల మధింప సుజనులఁ ♦ జేరఁ దీయ
సదయుఁడా నీకె చెల్లును ♦ శంక లేక ॥ ప్రధితి॥ 125

గీ॥ సర్వజీవుల సృజియింపఁ ♦ జాలు దీవు
సర్వజీవులఁ బోషింపఁ ♦ జాలు దీవు
సర్వజీవుల సమయింపఁ ♦ జాలు దీవు॥ ప్రధితి॥ 126

గీ॥ దోసఁగులెడలించి సంతతముల్ ♦ ద్రోలువట్టి
పరమపావన నీనామ ♦ పఠన సేయు
బుద్ధి నొడఁగూర్చి నను బ్రోవఁ♦బూన గదర॥ప్రధితి॥127

గీ॥ వీర! కమనీయనిర్మలా ♦ కార! నిన్ను
వర్ణనముచేయ నేర్తునె ♦ వర్ణములను
గొన్నిమాత్రమె నేర్చిన ♦ కుక్షి నగుట॥ ప్రధితి॥ 128

గీ॥ విశ్వమంతట వ్యాప్తమై ♦ వెలుగువాఁడ
యద్వితీయుండవై సదా ♦ యలరువాఁడ
నానువందనశతమిదె ♦ యందుకొనుము ప్రధితి॥ 129

గీ॥ భూరికరుణాసముద్రమా! ♦ బుద్ధమాలి
నీప్రభావంబు తెలియక ♦ నేను భువిని
నీచమోహాబ్ధిఁ దరియింప ♦ నేరనైతి॥ ప్రధితి॥ 130

గీ॥ ఉత్తమంబైన నరజన్మ ♦ మెత్తి కూడ
నిన్ను నాబుద్ధి భజియింప ♦ నెన్నఁగనక
నెగడు నా కేరు దిక్కిల ♦ నీవె గాక॥ ప్రధితి 131

గీ॥ వసుధ జననుత వల్లూరి ♦ వంశభవుఁడ
కూర్మి వరలెడు విప్పర్ల ♦ గోత్రవరుఁడ
వినుము చౌదరియనుకుల ♦ బిరుదువాఁడ॥ [illegible] 132

గీ॥ సత్యనారాయణాఖ్యచే ♦ జనులు పిల్వ
సతతసజ్జనసాంగత్య ♦ సరణి గల్గి
నిన్ను నెద నమ్మి నీసేవ ♦ నెంచుచుండ! ప్రథిత॥ 133

గీ॥ మంత్రతంత్రముల్ నేర్చిన ♦ మాంత్రిగాను
దొంగవేషముల్ వేసెడు ♦ దొరను గాను
కరము నీకృపాపేక్షినై ♦ కష్టమందె॥ ప్రథిత॥ 134

గీ॥ తియ్యనౌ పల్కు లాడంగ ♦ తెలివి లేదు
పొసఁగ భువి యాకసము నిండ ♦ పొగడ లేను
మదిని నీసేవ సల్పెదు ♦ మమత గాని॥ ప్రథిత॥ 135

గీ॥ సకలలోకజనావన ♦ శరణు శరణు
జనకవాక్యపాలక ♦ శరణు శరణు
సర్వసాక్షివౌ పరమేశ ♦ శరణు శరణు॥ ప్రథిత॥ 136

గీ॥ మోద మింపార నీపిడు ♦ బుద్ధికొలఁది
వ్రాసి నే నీదు శతకంబు ♦ వాసిమీర
నందుకొనుమయ్య కరుణఁబ్రీతి ♦ నల్ప మనక॥ ప్రథిత॥ 137

గీ॥ నెలకు ముమ్మారు వర్షముల్ ♦ గలుగుఁగాక
విమలతమమైన విద్యలు ♦ వెలయుఁగాక
ప్రాణికోటికి సుఖములు ♦ ప్రబలుఁగాక॥ ప్రథిత॥ 138

గీ॥ అంగజజనక శ్రీకర ♦ మంగళంబు
రంగ భక్తవశీకర ♦ మంగళంబు
భంగ వరకరుణాకర ♦ మంగళంబు 139
ప్రథిత గుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర.

—:♦:—

కొడాలి సత్యనారాయణరావుగారి గ్రంథములు.

మహానంద	0—12—0
సురానంద	1—0—0
శారదా విజయము.	0—12—0
చంద్రికాంత	0—12—0
యమలోకశిక్షలు	0—4—0

గరికిపాటి కామేశ్వరరావుగారి గ్రంథములు.

పతిభక్తి (అచ్చులో నున్నది.)	1—0—0
సతీ సానారాణి (డిటో)	1—0—0
మాధుర్య మనోరమ (డిటో)	1—0—0
చిన్నదాని చిటుకు	0—2—0
కీరవాణి కిటుకు.	0—2—0
షోకేలా చిన్నది	0—2—0
వితంతూద్వాహము.	0—2—0
గయ్యాళి గర్భాధానము.	0—4—0
దో॥ సీతారామారావుగారి రసపుత్రవిజయం	1—0—0
అవసరాల శేషగిరిరావుగారి భీష్మప్రతిజ్ఞ	1—0—0

సత్యవోలు అప్పారావుగారి గ్రంథములు.

రెట్టమతశాస్త్రము. (లఘుటీకతో)	1—0—0
బసవ పురాణము. (అచ్చులో నున్నది.)	1—0—0
శ్రీకృష్ణరాయభారము. చ॥ మాణిక్యశర్మగారు	0—11—0
సంపూర్ణోత్తరరామాయణం రా॥ నా॥ కవులు	1—4—0